# ప్రభుత్వ తీరుపై గుస్సా

- ❑ నగరాభివృద్ధికి నిధులేవీ..బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే వివేకానంద్
- ❑ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బ తీసింది
- ❑ ప్రభుత్వం ప్రజలపై రు.6కోట్ల భారం మోపింది
- ❑ తెలంగాణలో పెట్టుబడులు విషయంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

2



**హైదరాబాద్ - మార్చి 24:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం లో లో లోహైదరాబాద్ నగరాభివృద్ధిలో వివిధ శాఖలకు నిధుల కేటాయింపులు, నిధుల విడుదలపై జరిగిన చర్చలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. గత బడ్జెట్లోజీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు కేటాయించినా రూ.1200 కోట్లే విడుదల చేశారు. అదేవిధంగా హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించినా ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు ఇచ్చారు.మెట్రో విస్తరణలో భాగంగా రాయదుర్గం - ఎయిర్ పోర్ట్ మార్గాన్ని ప్రభుత్వం ఇప్పటికే రద్దుచేసింది, దీనిపై ప్రభుత్వం మరోమారు పునరాలోచన చేయాలి. మెట్రోకు రూ.1100 కోట్లు కేటాయిస్తే.. రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారు మూసీ ప్రాజెక్టుకు రూపాయలు 1500 కోట్లు కేటాయించినా కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారు. గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేశారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో ఊహల నగరంలో విహరిస్తూ ఉన్న నగరమైన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీస్తున్నారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు అడిగితే..రూ.3100 కోట్లే కేటాయించారు. జలమండలికి ఇప్పటికే రూ.1500 కోట్లు అప్పులున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పెద్దలు కేసీఆర్ 1062 కోట్లతో కొండపోచమ్మ నుంచి 10 టీఎంసీల తరలింపునకు చర్యలు చేపట్టగా, గోదావరి 2,3 ఫేస్ కింద మల్లన్న సాగర్ నుంచి మరో 6 వేల కోట్లు భారం పడేలా ఈ ప్రభుత్వం ప్లాన్ మార్చింది. ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రజలపై 6 వేల కోట్ల భారాన్ని మోపుతున్నారు ఉమ్మడి పాలనలో జలమండలి ముందు నీళ్ల కోసం ధర్నాలు జరిగేవి. కేసీఆర్ హయాంలో అందరికి సరిపడినన్ని నీళ్లిచ్చారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు పడినా ట్యాంకర్లు ఎందుకు పెరిగాయి. గోదావరి 2,3 దశలు పూర్తికావడానికి 2,3పడుతుంది. సాగర్ నుంచి 270 ఎంఎల్డీ కృష్ణా నీళు హైదరాబాద్ వస్తున్నాయి. రూ.800 కోట్లు ఖర్చు చేస్తే కోదండాపూర్ నుంచి నీళ్లు తేవొచ్చు. రాబోయే వేసవిలో నీటి అవసరాలపై జలమండలికి వేసవి కార్యాచరణ ప్రణాళిక లేదు. నాగార్జున సాగర్లో డెడ్ స్టోరేజీ వచ్చింది. కేసీఆర్ హయాంలో చేపట్టిన సుంకిశాల 80 శాతం పూర్తయ్యింది. ఈ పనులు పూర్తి స్థాయిలో పూర్తవుతే సాగర్ లో డెడ్ స్టోరేజ్ సమస్య ఉండదు. మెగా కంపెనీ నిర్లక్ష్యం వల్ల సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలింది. మెగా కంపెనీ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పలేదు. డెడ్స్టోరేజీ నుంచి తరలించే మోటర్ల ఖర్చు మెగా కంపెనీ భరించాలికేసీఆర్ హయాంలో హెచ్ఎండీఏ ఆదాయం నెలకు రూ.120 కోట్లుండేది. కానీ గత ఏడాదిగా హెచ్ఎండీఏ ఆదాయం రూ.50 కోట్లు దాటడం లేదు హెచ్ఎండీఏని భూములు అమ్ముకోవాలని ప్రభుత్వం చెబుతోంది. కానీ హైడ్రా వల్ల భూములు కూడా అమ్ముకోలేని పరిస్థితి.కేసీఆర్ హయాంలో 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా. ఇప్పుడు హైదరాబాద్లో మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయి. కేసీఆర్ హయాంలో గ్రేటర్ గ్రిడ్ ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్లో 72 సబ్ స్టేషన్లు అవసరమని గతంలోనే అధికారులు ప్రతిపాదనలు ఇచ్చారు. కానీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఒకేసారి 200 సబ్స్టేషన్లకు టెండర్లు పిలవగా, పనులు లాభదాయకంగా లేదని కంపెనీ వెనక్కిపోయిందిహెచ్ సిటీ పనులు ప్రారంభించినా.. సమీక్షలులేవు..పట్టింపులేదు. ఇంతపెద్ద హైదరాబాద్ నగరం నుంచి మంత్రి లేరు. ఎస్ఆర్డీపీ, ఎస్ఎన్డీపీ రెండో విడత పనులు కొనసాగించాలి. ఎలివేటెడ్ కారిడార్ల పనులు ఏడాదైనా అతీగతీలేదు. 200 కోట్లతో చేపడుతున్న మియాపూర్-గండిమైసమ్మ రోడ్డు పనులలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి క్లియరెన్స్ లేక ముందుకు సాగడం లేదు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.జీహెచ్ఎంసీ పరిధిలో 40 శాతం వీధిలైట్లు వెలగడం లేదు. గత సంవత్సరన్నర కాలంగా అసలు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో హైదరాబాద్లో చీకట్లు అలుముకున్నాయి. శాంతిభద్రతల నిర్వహణకై టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర పరిధిలో లక్ష కెమెరాలను ఏర్పాటుచేసినా వాటి నిర్వహణ లోపంతో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుంది.

పారిశుధ్య కార్మికుల సమస్యలను గుర్తించి మా నాయకులు, కార్మిక పక్షపాతి, పెద్దలు కేసీఆర్ వేతనాలను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 7వేల నుంచి 12 వేలకు పెంచడం జరిగింది. 2023 ఎన్నికలలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే 18 వేలకు జీతాలను పెంచుతామంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారు ఇచ్చిన హామీ ప్రకారం పారిశుద్ధ కార్మికులకు 18 వేల జీతాన్ని అందజేయాలి.

యంత్రాలతో రోడ్లను వచ్చేందుకు రాంకీ సంస్థకు పనులు అప్పజెప్పినా, అది ఆచరణ సాధ్యం కాకపోవడంతో రోడ్లను కార్మికులే ఊడుస్తున్నారు. రోడ్లు ఊడ్చేది కార్మికులైనా బిల్లులు మాత్రం రాంకీ కి వెళున్నాయి. ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో ప్రభుత్వం గృహ నిర్మాణాలకు వ్యాపార నిర్మాణాలుగా ఆస్తి పన్నులు విధిస్తుంది. యాభై, 60 గజాల ఇండ్ల వారికి కూడా 100% పెనాల్టీ లతో 3 సంవత్సరాల ముందుగా టాక్సీలను వసూలు చేయడం అత్యంత బాధాకరం. 50, 60 గజాల ఇండ్లలో గతంలో ఉన్న ఆస్తి పనులనే వసూలు చేసి ఆస్తి పన్ను బెడద నుండి వారిని తప్పించాలి. గత సంవత్సరన్నర కాలంగా కుత్బుల్లాపూర్ లోని నిజాంపేట్, దుండిగల్ మండలాల పరిధిలోని పలు ప్రాంతాలలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. ఇది ఎంతలా అంటే ఆయా ప్రాంతాలలోని ప్రజలు బయటికి వచ్చి తమ నిరసనను తెలియజేస్తున్నారు. కాలుష్య నియంత్రణలో ప్రభుత్వ చేతగానితనం స్పష్టంగా కనబడుతుంది. నగరంలోని జనాభా పెరుగుదలకు అనుగుణంగా కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నలుమూలల నిర్మించ తలపెట్టిన టీమ్స్ ఆసుపత్రుల పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనుల పూర్తిపై ప్రభుత్వం 8- 9 నెలల్లో పూర్తి చేస్తామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. నో ఎల్ఆర్ఎస్ నో బిఆర్ఎస్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వారి మాటను నిలబెట్టుకుంటూ పేదలకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ స్కీం ను వర్తింప చేయాలన్నాలన్నారు.




# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

25 మార్చి ,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారయత్నం

# దూకేసిన యువతి

**హైదరాబాద్-నవభూమి:** ఎంఎంటీఎస్ రైలు బోగీలో దారుణం జరిగింది. ఒంటరిగా ఉన్న ఓ యువతిపై యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ కొంపల్లి లో ఎంఎంటీఎస్ ట్రైన్ లో ఒంటరిగా యువతి ప్రయాణిస్తోంది. ఆ బోగీలో ఇంక ఎవరూ లేరు. దీంతో అదే బోగీలో ప్రయాణిస్తున్న యువకుడు.. యువతిపై కన్నేసాడు. అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో యువకుడి నుంచి తప్పించుకునేందుకు యువతి రన్నింగ్ ట్రైన్లో నుంచి కిందికి దూకేసింది. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన స్థానికులు యువతిని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్కు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఆస్పత్రికి చేరుకుని బాధితురాలి నుంచి స్టేట్మెంట్ తీసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె అనంతపురం జిల్లాకు చెందిన యువతిగా గుర్తించారు. మేడ్చల్లోని ఓ ప్రైవేట్ కంపెనీలో యువతి ఉద్యోగం చేస్తోంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్?లోని ఓ వసతి గృహంలో యువతి ఉంటూ ప్రైవేట్? కంపెనీలో పని చేస్తోందన్నారు. 22వ తేదీ (శనివారం) సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్కు వెళ్లి అక్కడి నుంచి ఎంఎంటీఎస్ రైల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్కు చేరుకుందని, తన సెల్ ఫోన రిఫేరింగ్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్కు వచ్చి.. ఎంఎంటీఎస్ రైల్లో మేడ్చల్కు మహిళల కోచ్?లో బయలుదేరిందన్నారు. అప్పటికే ఆ బోగీలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వాల్ రైల్వే స్టేషన్?లో దిగిపోయారని, అనంతరం ఆ బోగీలో ఆమె ఒక్కరే ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు ఆమె వద్దకు వచ్చి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని.. అతని నుంచి తప్పించుకునే ప్రయత్నంలో యువతి నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసిందని పోలీసులు తెలిపారు. యువకుడి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

## మియాపూర్లో

# చైన్ స్నాచింగ్

- ❑ పురుషుడి మెడలో నుండి లాక్కెళ్ళిన దొంగలు
- ❑ సరిహద్దు సమస్యను సృష్టించిన చైన్ స్నాచర్లు



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 24:** సైబరాబాద్ కమీషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ జరిగింది. వాకింగ్ చేస్తున్న వ్యక్తి మెడలో నుంచి నాలుగు తులాల గొలుసును లాక్కెళ్లారు. ఎప్పుడూ మహిళలను టార్గెట్ చేసే చైన్ స్నాచర్లు ఈసారి పురుషుడిని టార్గెట్ చేయడమే కాకుండా సరిహద్దు సమస్యను కూడా సృష్టించారు. ఈ చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నార్నే ఎస్టేట్స్ లక్సూరియస్ విల్లా నెంబర్ 75లో నివసిస్తున్న వ్యాపారస్తుడు రాజా పూర్ణచంద్ర రావు ఆదివారం రాత్రి వాకింగ్ కు వెళ్ళాడు. సుదర్శన్ నగర్ 150 అడుగుల రోడ్డులో చంద్రబాబు నాయుడు గెస్ట్ హౌస్ సమీపంలో నడుచుకుంటూ వెళుతుండగా 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు అటువైపు వచ్చారు. వెనుక వైపు నుండి అతని మెడపై చేయి వేసి బంగారు గొలుసును లాక్కెళ్ళారు. చోరీకి గురైన చైన్ నాలుగు తులాలు ఉంటుందని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్ కేసు నమోదు చేయగా డిఐ ఆధ్వర్యంలో క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మరోసారి సరిహద్దు సమస్య:**

చైన్ స్నాచింగ్ కు పాల్పడిన దొంగలు మూడు పోలీస్ స్టేషన్ల పోలీసులకు తలనొప్పిని తెచ్చిపెట్టారు. చోరీ జరిగిన స్థలం మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల సరిహద్దు కావడంతో ఎక్కడ కేసు నమోదు చేయాలనే విషయంపై కొంత సేపు సందిగ్ధం నెలకొంది. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్లు (డిఐ) ఈ సరిహద్దు విషయమై కొంతసేపు చర్చించినట్టు తెలిసింది. చివరికి మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి వస్తుందని నిర్ధారించడంతో కేసు నమోదు చేశారు.

## 5వ గోమాత కల్యాణ మహోత్సవానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌కు, ఆహ్వానం పత్రిక అందించిన మీసాల రామన్న







**వీపనగండ్ల మార్చి 25 నవభూమి–** శ్రీశ్రీశ్రీ అంబాత్రేక్షత్ర పీఠాధిపతి డాక్టర్. శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పర శ్రీ స్వామి పిలుపుమేరకు వచ్చేనెల ఏప్రిల్ 4వ తేదీన నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి గురువు ఆధ్వర్యంలో 5వ గోమాత కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్ కు తన చాంబర్లో కలిసి మీసాల రామన్న బృందం ఆహ్వాన పత్రిక ఇచ్చి గోమాత కళ్యాణానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ,,, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వామీజీ నిర్వహిస్తున్నటువంటి గోమాత కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా ఉంటుందని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ఆహ్వానితులేని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు,వెంకటస్వామి,మంతటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది దారుణ హత్య

**మహేశ్వరం-నవభూమి:** ప్రియురాలి చిరునామా చెప్పడంలేదని ఓ న్యాయవాదిని దారుణంగా చంపాడో దుండగుడు. ఈ ఘటన సోమవారం హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్‌లో జరిగింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన న్యాయవాది, కాంగ్రెస్ సీనియర్ నేత ఇజ్రాయెల్ కుటుంబసభ్యులతో కలిసి ఐఎస్ సదన్ పరిధిలోని చంపాపేటలో నివాసముంటూ.. తన ఇంటికి సమీపంలోని ఓ అపార్ట్‌మెంటులో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఆ అపార్ట్‌మెంట్‌లోని వాచ్‌మెన్ భార్యతో అదే ప్రాంతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న దస్తగిరి అనే వ్యక్తికి వివాహేతర సంబంధం ఏర్పడింది. దాంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతుండగా ఇజ్రాయెల్ వారికి రాజీ కుదిర్చాలని ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అపార్ట్‌మెంట్ వాసులు వాచ్‌మెన్ కుటుంబాన్ని పనుల నుంచి తొలగించగా, వారు తమ స్వస్థలానికి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఆమెను హైదరాబాద్‌కు పిలిపించాలని దస్తగిరి పలుమార్లు ఇజ్రాయెల్‌ను కోరాడు. తాను లాయర్‌నని బ్రోకర్‌ను కాదని ఇజ్రాయెల్ దస్తగిరిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో వారు దస్తగిరిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. వాచ్‌మెన్ భార్య తనకు దూరం కావడానికి ఇజ్రాయెలే కారణమని భావించిన దస్తగిరి, ఆయన వల్లే పోలీసులు తనకు కౌన్సిలింగ్ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోయాడు. దాంతో ఇజ్రాయెల్‌పై పగ పెంచుకుని చంపాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇజ్రాయెల్ వాకింగ్‌కు వెళ్లి వస్తున్న సమయంలో దస్తగిరి కాపుకాసి ఆయనపై కత్తితో అందరూ చూస్తుండగానే విచక్షణారహితంగా దాడి చేశాడు

## బాధ్యతగా విధులు నిర్వహించాలి- ఎపిఎ జియం

**రామగిరి మార్చి 24 నవభూమి:** సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరమని, గైర్హాజరు కాకుండా, బాధ్యతగా విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అన్నారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 4గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం.కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర



పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం నాయకుడు కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, పాల్గొన్నారు.

## ఐక్యమత్యమే మహాబలం -ఎర్రబెల్లి దయాకర్ రావు

- **రాయపర్తి మస్జీద్ ఏ నూర్ లో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దావత్ - ఇ - ఇఫ్తార్ విందు**
- **సంతోషం వ్యక్తపరిచిన రాయపర్తి ముస్లిం సోదరులు**







**రాయపర్తి మార్చి 24 (నవభూమి) :** రాయపర్తి మండల కేంద్రంలో ని స్థానిక మస్జీద్ ఏ నూర్ లో రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్- ఇ - ఇఫ్తార్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న.

రాష్ట్ర మాజీ మంత్రిపాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసంలో తరచుగా ఇస్తారు విందు ఇవ్వడం జరుగుతుంది అవసరమైన సౌకర్యాలను కూడా సమకూర్చుడం జరిగింది ఇకపైన కూడా ఎలాంటి అవసరాలైనా కూడా ముందుంటానని మరియు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గమరియు కేటీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ ముస్లింల పట్ల సుముఖంగా ఉందని ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసంతో ఉన్న ముస్లిం సోదరులందరికీ కూడా ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను కోరుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరువు పార్టీ శ్నివాస్ రెడ్డి మాట్లాడుతూ

ముస్లిం సోదరులు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలో పాల్గొంటూ అల్లాను ప్రార్థించడం మరియు ముస్లిం సోదరుల యొక్క సుఖ సంతోషాలు వారి ఆయు ఆరోగ్యాలు ఉండాలని శ్రీనివాస్ రెడ్డి కోల్కోవడం జరిగింది మరియుఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బిఆ ర్ఎస్ పార్టీ నాయకులు జినుగు అనిమిరెడ్డి , లేత ఆకులరంగారెడ్డి ,రంగు కుమార్ ,గారే నరసయ్య, చందు రామ్ యాదవ్, యూసఫ్ ,అక్బర్ రిపోర్టర్ సురేందర్ రాథోడ్ , పూస మధు, అష్రాఫ్ అలీ అయితా రామచంద్రర్, ముద్ర బోయిన సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి నాయకులుబి ఈ కార్యక్రమం లో మజ్జిదే నూర్ సదర్ సాహెబ్ ఎండి హుస్సేన్ మరియు నాయబ్ సదర్ ఎండి ఇక్బాల్ ఎండి నయీమ్, ఉస్మాన్ ఎండి ,ఖాసిం సాహెబ్ ,ఎండి, మోజిన్ సాబ్ చాంద్ మియా, ండి యాకూబ్, అక్బర్ ఎండి ,ఎండి గౌస్ ఎండి ఫయాజ్ ,ఫెరోజ్ ఎండి హైమద్ ఎండి చోటు ఎండి మహబూబ్ ,ఫెరోజ్ ఆర్టీసీ, ఎండి అస్గర్ ,ఎండి అస్టర్ అలీ , ఎండి అక్బర్ ఎండి మహమ్మద్ రియాజ్ ఎస్కే రఫీ, మొహమ్మద్ మైను ,భాషా మియా ఎస్ కే రఫీక్ ,,ఫిరోజ్ అఫ్రోజ్, ఎండి ఉమర్ ఉండే మొహమ్మద్ షన్ను మొయినుద్దీన్, ఎండి మనన్ ముస్లిం సోదరులు ఐక్యమత్యమే మహాబలంగా పరమ పవిత్రమైన రంజాన్ నెల సందర్భంగా ఇచ్చిన దావత్ ఏ ఇఫ్తార్ పట్ల సంతోషం వ్యక్త పరచడం జరిగింది దయాకర్ రావు మరియు శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి వారి పట్ల సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపైకి మురుగునీరు చేరుతుంది

**భద్రాచలం మార్చి 24 నవభూమి ప్రతినిధి:** జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ గుట్టపై గల ప్రాంతంలో డ్రైనేజీ నిర్మించకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వచ్చి తీవ్ర దుర్వాసన వస్తుందని చుట్టుపక్కల ప్రజలు పిల్లలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. భద్రాచలం పట్టణం 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో జగదీష్ కాలనీ శివారు ప్రాంతంలో సిపిఎం బృందం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు పలు రకాల సమస్యలు సర్వే బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎల్బీజీ నగర్ శివారు లైన్ లో మిషన్ భగీరథ పైపులు వేయకపోవడం తో మంచినీరు అందడం లేదని వాపోయారు. వీధిలైట్లు వేయటం లేదని అన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇంటి పన్నులు తదితర సమస్యలు సర్వే బృందం దృష్టికి వారు తీసుకువచ్చారు. సిపిఎం సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రజల మద్దతుతో కృషి చేస్తామని పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు

## నూతన సిసి రోడ్లు పనులు ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్న గౌడ్



**పరిగి,మార్చి 24 (నవభూమి)-** దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల ఎమ్ జి ఎన్ఆర్ ఈ జి ఎస్ నిధులతో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్న గౌడ్ స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తునమని అన్నారు.దశలవారీగా గ్రామంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులు చేపడతామని పేర్కొన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శేషమోల వెంకటయ్య, రవికుమార్ గౌడ్,నల్ల రాజు ఎర్ర రాములు,జోగు వెంకటయ్య, నర్సపోల్ల అంజిలయ్య జోగు యెల్లప్ప,నల్ల సాయిలు, బోయిని రాఘవేందర్, జహంగీర్, పిట్ల నర్సింలు, నల్ల మైబు, ఖదీర్, బుర్ర అంజిలయ్య, గుడ్ల రాములు, ,దోమ రాములు, బోయిని నర్సిములు,కుమ్మరి దస్తయ్య,పొట్ట అంజిలయ్య, సలాం,రహీం పిట్ల నర్సిములు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సభ్యత్వాలు

### మహిళా హక్కుల రక్షణకై ప్రత్యేక చట్టాలు రూపొందించాలి: జిల్లా అధ్యక్షురాలు సాయిలీల





**వీపనగండ్ల మార్చి 25 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల మాట్లాడుతూ,,, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయింపుపై వివక్ష చూపారని అన్నారు.మహిళాలపై జరుగుతున్న దాడులు అరికట్టడానికి ప్రత్యేక చట్టాలు రూపొందించాలని అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళా హక్కుల రక్షణకు పాటు పడుతూ సమాజంలో అన్ని రంగాలలో మహిళాలను చైతన్య చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, మంజుల, మహిళలు పాల్గొన్నారు.

# శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్ బరితెగింపు

- లీజ్ పేరుతో అసైన్డ్ భూముల కొనుగోలు
- అసైన్డ్ భూములోంచి విల్లాస్‌కు 40 ఫీట్ల రోడ్డు
- పేదలకు పంచిన భూమిలో ప్రైవేట్ పాగా.
- పీవోటి 9/77 అసైన్డ్ భూ చట్టానికి తూట్లు
- అన్యక్రాంతం అవుతున్న అసైన్డ్ భూములు
- ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఫిర్యాదు చేసి 10 రోజులు గడుస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- పరోక్షంగా రెవెన్యూ అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారన్నా ఆరోపణలు



అసైన్డ్ భూమిలో సబ్‌అర్బన్ విల్లాస్ రోడ్డు

**చేవెళ్ల, మార్చి 24 నవభూమి :** అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. గతంలో ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూముల్లో ఇప్పుడు రియల్టర్లు తిష్ట వేస్తున్నారు. నిబంధనల మేరకైతే ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఎవరికీ అమ్మకూడదు. అసైనీ తదనంతం వారి వారసులకే దానిపై హక్కులుంటాయి. వారూ లేకుంటే ప్రభుత్వమే భూమిని స్వాధీనం చేసుకుంటుంది. అసైన్డ్ భూమిలో అసైనీ రైతు వ్యవసాయ అవసరాల కోసం తాత్కాలికంగా గుడిసెలు వంటివి వేసుకోవచ్చు తప్ప.. అసైనీలైనా, వేరే ఎవరైనా శాశ్వత నిర్మాణాలు చేయొద్దు. ఈ భూమిలో క్రయవిక్రయాలు, లీజులు చెల్లవు. పీవోటి 9/77 చట్టం ప్రకారం అసైన్డ్ భూములను ఇతరులకు అమ్మడం, తాకట్టు పెట్టడం, కౌలుకు ఇవ్వడం , దానం చెయ్యటం మరి ఏ విధమైన అన్యాక్రాంతం చేయకూడదని పి ఓ టి చట్టం 9/77 పేర్కొంది.ఈ భూములను అమ్మిన, కొనుగోలు చేసిన కబ్జా చేసిన ప్రభుత్వం పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తుందని తెలిసు, అయినా కొందరు రియల్ ఎస్టేట్ బడా కంపెనీల యాజమాన్యాలు నిబంధనలకు తూట్లు పొడిచి, అసైన్డ్, పోరంబోకు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు.దీనికి కారణం ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ అధికారుల నిస్సహాయత, కొందరు అవినీతి రెవెన్యూ అధికారుల సపోర్టుతో అక్రమార్కులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. క్రయవిక్రయాలకు అవకాశం లేని అసైన్డ్ భూములను కొనేందుకు కొందరు రిలయల్టర్లు, వెంచర్ నిర్వాహకులు ప్రయత్నించారు. అసైన్డ్ భూములను రియల్టర్లకు విక్రయించడం కోసం కొందరు స్థానికులు ముందుండి వ్యవహారం నడిపించిట్లు ప్రచారం సాగుతుంది. అసైన్డ్ భూములను కొన్నా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం కష్టమని తెలిసినా నోటరీతో విక్రయాలు జరిపారు. అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు జరిపితే తగు చర్యలు తీసుకుంటామని ఓ వైపు అధికారులు చెబుతున్నా మాటలు కోటలకే పరిమితమవుతున్నాయి. అసైన్ దారులే ఆక్రమణలకు సూత్రదారులయ్యారు. అమ్మకూడదని తెలిసి లీజ్ నోటరీ పేరుతో అడ్డదారిలో విక్రయిస్తున్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా భూముల ధర ఎకరా కోట్ల రూపాయలలో పలుకుతుంది. గతంతో పోలిస్తే పెట్టుబడిదారులు ఇతర రంగాలను కాదని చాలావరకు భూముల కొనుగోళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. కొందరు రియల్టర్లు, పెట్టుబడిదారులు తక్కువధరలకు భూములు కొని ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేయాలనే కాంక్షతో అసైన్డ్ భూములపై కన్నేశారు. ఇవి కొనడానికి, అమ్మడానికి వీల్లేదని చట్టం చెప్తున్నా అడ్డదారులను వెతుకుతూ చౌకగా భూములు కాజేశారు.

**శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్ బరితేగింపు**

తాజాగా రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలకేంద్రంలోని రెవెన్యూపరిధిలో సుమారు 60ఏళ్ల క్రితం భూములులేని నిరుపేదలకు సర్వే నెం.285, 286, 289,316 లలో సుమారు 16 ఎకరాల 32గుంటల భూమిని 41 మందికి ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలిచ్చింది. వీరిలో 90శాతం మంది ఎస్సీ లబ్ధిదారులు కాగా, పదిశాతం ఇతర వర్గాలున్నారు. వీరిలో ఎవ్వరు ఈ భూములను సాగు చేసుకుంటున్న దాఖలాలు లేవు. మార్కెట్లో భూముల ధరలు అమాంతంగా పెరగడంతో శంకర్పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 316 లో 6 ఎకరాల 15 గుంటలుభూమి విక్రయించినట్టు తెలుస్తుంది. ఇందులో భాగంగానే 316 లో చిన్న శంకర్పల్లి విలేజ్ రోడ్డు కు ఆనుకుని ఉన్న సుమారు 3 ఎకరాల అసైన్ భూమిని గ్రామానికి చెందిన కొందరు బ్రోకర్ల శంకర్పల్లి" సబ్ అర్బన్ విల్లాస్" (వెంచర్) యాజ్యమాన్యంతో కుమ్మక్కయ్యి లబ్ధిదారులతో మాట్లాడి అసైన్ భూములను విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అసైన్ దారులకు ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున ఇప్పించినట్లు తెలిసింది. ఆ నోటా ఈ నోటా వ్యవహారం కాస్తా బయటికి పొక్కడంతో, అసైన్ దారులు ఈ భూములు అమ్మలేదని, కేవలం లీజ్ కు ఇచ్చామని చెపుతున్నారు. కాని ప్రైవేట్ విల్లాస్ వెంచర్ నిర్వాహకులు (శంకర్పల్లి సబ్‌అర్బన్ విల్లాస్) ఈ భూముల్లో నుండి 40 ఫీట్ల రోడ్డు వేసి ఆక్రమించారు. విల్లాస్ నిర్వాహకులు త్వరలో ఈ రోడ్డు సీసీ రోడ్డు వేసే ప్రయత్నంలో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శంకర్పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 316లో సుమారు ఎకరాలు అసైన్డ్ భూమి ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లిందని ఆరోపణలు ఉన్నాయి.

**ప్రభుత్వ భూమి కబ్జా...**

ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఇంత అక్రమాలు జరుగుతుంటే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన మండల రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై నేరుగా రెవెన్యూ శాఖ అధికారి ఫిర్యాదు( లిఖిత పూర్వకంగా )చేసి 10 రోజులు గడిచిన, చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. శంకర్పల్లి మండల కేంద్రంలోని బిల్ల అకౌంట్ (ప్రైవేట్)వెంచర్ నిర్వాహకులు ఏకంగా సుమారు 2 ఎకరాల ప్రభుత్వ (పోరంబోకు) భూమిని కబ్జా చేసి వెంచర్ పరిధిలో కలిపేసుకుని చుట్టూ కాంపౌండ్ నిర్మించారు. ఇదే విషయమై శంకర్పల్లి రెవెన్యూ శాఖ అధికారి డిప్యూటీ ఎమ్మార్వో కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోలేరు. ఈ విషయంపై శంకర్పల్లి ఎమ్మార్వోను వివరణ కోరగా...

**శంకర్పల్లి తహసీల్దారు సురేందర్ దీనిపై వివరణ ఇస్తూ..**

అసైన్డ్ భూములు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు. అసైన్డ్‌భూములు అమ్మినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అంతేగాక పీవోటీ కింద ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. క్రయ విక్రయాలకు పాల్పడిన వారిపై కూడా చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. దీన్ని ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరంగా చర్యలు తప్పవు.



# వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక శాఖ జిల్లా వర్కింగ్ అధ్యక్షునిగా నర్సింలు నియామకం



**వికారాబాద్ మార్చి 24 (నవభూమి) ప్రతినిధి–** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక శాఖ వర్కింగ్ అధ్యక్షునిగా మోమిన్ పేట మండలం దేవరంపల్లి గ్రామానికి చెందిన నర్సింలును నియమించినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపారు దేవరాం పల్లి గ్రామానికి చెందిన నర్సింలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రభుత్వ కళాజాత కార్యక్రమాలు చురుకుగా నిర్వహించేవాడు జిల్లా సమాచారం శాఖ వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో నర్సింలు పాత్ర కీలకంగా ఉంటుంది నర్సింలు లేనిదే ప్రజానాట్యమండలి కళాజాత కార్యక్రమాలు పోలీసుల కళాజాత ప్రభుత్వ పథకాలు వంటి అనేక కార్యక్రమాలు నర్సింలు ఆధ్వర్యంలో జరిగేవి కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు తనకు పదవి అప్పగించిన సాంస్కృతిక శాఖ వారికి జిల్లా సాంస్కృతిక మండలి చైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తనకు అప్పగించిన అవకాశాన్ని ప్రజాసేవకు కళాజాత కార్యక్రమాలకు నిరంతరం కృషి చేస్తానని నర్సింలు అన్నారు ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట్ మార్చి 24 (నవభూమి ప్రతినిధి)–** అకాల వర్షాలకు నష్టపోయిన పంటల రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మర్పల్లి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరి ది లోని ఎంక తల రామ్నాథ్ గుడు పల్లి గ్రామ పరిధిలోని ఉల్లిగడ్డ మొక్కజొన్న పంటలను ఆయన వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం కురిసిన వడగండ్ల వర్షానికి అధిక గాలులకు ఉద్యాన పంటలకు నష్టం వాటిలింద ని వాటిలో అధికంగా ఉల్లిగడ్డ పంటనష్టపోవడం జరిగిందన్నారు పంట నష్ట వివరాలను గౌరవ స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు రెండు రోజుల్లో పంట నష్ట వివరాలను పూర్తి చేసి పై అధికారులకు అందజేయాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అక్షిత రెడ్డి వ్యవసాయ అధికారి జయశంకర్ వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసులు పెంటయ్య చంద్రిక ఆర్ ఐ యాదగిరిఆయా గ్రామాల నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలకు వంట పాత్రలు అందజేత

**భద్రాచలం మార్చి 24 నవభూమి ప్రతినిధి:** పీఎం పోషన్, ఆక లిమిటెడ్ కార్పొరేషన్, ప్రభుత్వ రంగ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో భద్రాచలం మండలం 11 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో వంట పాత్రలు మండల విద్యాశాఖ అధికారి టి రమ సోమవారం ఉదయం మండలం వనరుల కేంద్రం భద్రాచలం నందు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు

# మంత్రి జూపల్లి చొరవతో కల్వరాల గ్రామ రైతులకు, స్ప్రింక్లర్ పైప్‌లు అందజేత



**వీపనగండ్ల మార్చి 25 నవభూమి–** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో గతంలో డిడి కట్టిన 33 మంది రైతులకు బయోటెక్ కంపెనీ ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 25 స్ప్రింక్లర్ పైప్ లు,అయిదు నల్లాలు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గ ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, హార్టికల్చర్ అధికారులు కృష్ణ, లబ్ధిదారులైన రైతులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఏ బి టి కంపెనీ ఉద్యోగి అంజి,కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్, మండ్ల రాముడు, ఈలకత్తి ఆంజనేయులు, దేరంగుల ఆంజనేయులు,బత్తుల రంజిత్,గ్రామ రైతులు, మహిళలు, పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత: సండ్రుగు సతీష్



**చేగుంట మార్చు 25 నవభూమి–** చేగుంట గ్రామానికి చెందిన సప్తై కార్మికులు ఎర్ర రమేష్ మరణించిన విషయం తెలుసుకున్న లిసండ్రుగు సతీష్ వారి కుటుంబాని పరామర్శించి.దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సండ్రుగు సతీష్ 50 కేజీ ల బియ్యం అందజేశారులి. ఈ కార్యక్రమంలో సండ్రుగు శ్రీకాంత్ ,ఎర్ర యాదగిరి, పుర్ర ఆగం,ఎర్ర నాగులు,వెంకటేష్, సాయికుమార్ దశరథ,బక్కోల బాబు,బాలేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఉగాది పురస్కారం అందుకున్న శంకర్ గౌడ్




**రామగిరి మార్చి 24 నవభూమి:** రామగిరి మండలం బేగంపేట కు చెందిన బుర్ర శంకర్ గౌడ్ కు బిట్ బిట్ డాన్స్ అకాడమీ సంస్థ సోమవారం ఉగాది పురస్కారం అందజేసి ఉత్తమ గాయకుడిగా అవార్డు అందజేశారు. గత 30 సంవత్సరాల నుండి కళా రంగంలో పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్ నిర్మూలన, సారా నిషేధం, అక్షర ఉజ్వల, పచ్చదనం పరిశుభ్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అనేక సామాజిక గీతాలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టువంటి శంకర్ గౌడ్ ఉగాది పురస్కారం, అవార్డు అందుకోవడం పట్ల ప్రముఖ రాజకీయ నాయకులు అభినందనలు, హర్షం వ్యక్తం చేశారు

# సేవగల్ ఫౌండేషన్ మహిళా రైతులకు పవర్ స్ప్రే పంపులు పంపిణీ




**చేగుంట మార్చు 25 నవభూమి–** చేగుంట మండలంలోని 10 గ్రామాలను సెహగల్ ఫౌండేషన్, హైటెక్ సీడ్ వారి సహకారంతో దత్తత తీసుకొని 1 పవర్ స్ప్రేయర్లను మహిళా రైతులకు పంపిణి చేయడం జరిగింది. రైతులు చాలా సంతోషంతో వారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం లీడ్ వాణి మాట్లాడుతూ సకాలంలో పురుగు మందుల్ని పిచికారీ చేయడంవల్ల పురుగులను, తెగుళ్లను అరికట్టవచ్చుని, తద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చుని, పవర్ స్ప్రేయర్లు తక్కువ బరువుతో, మహిళలకు పురుగుల మందు పిచికారీ చేయడం సులభతరమయ్యేలా రూపకల్పన చేయబడ్డాయని, వాటి ద్వారా వేగంగా, సమర్థవంతంగా మందు పిచికారీ చేయవచ్చుని, అలాగే ఇది అన్ని మొక్కలపై మందు సమానంగా పడేలా చేస్తుందని, తద్వారా, పురుగులు త్వరగా అదుపులోకి వస్తాయయని, దీని వల్ల సస్యరక్షణ మరింత మెరుగ్గా జరుగుతుందని తెలియజేసారు. అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ మాట్లాడుతూ పంట సాగు విషయంలో స్ప్రేయర్స్ లు కీలక పాత్ర వహిస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారు ఫీల్డ్ అసిస్టెంట్స్ విజయ్, శ్రావణ్ బాబు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**చేగుంట మార్చ్ 25 నవభూమి –** మెదక్ జిల్లా చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న పెద్దోళ్ల మల్లేశం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రూ.60 వేల నిధులు మంజూరయ్యాయి. నేడు బాధిత కుటుంబానికి మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నవీన్ యువ నాయకులు శ్రీకాంత్ చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యదర్శి అంకన్నగారి సాయికుమార్ గౌడ్ యువ నాయకులు సండ్రుగు శ్రీకాంత్ గ్రామ అధ్యక్షులు మహంకాళి రమేష్, రాధ క్రిష్ణ, లడ్డు, సురేష్,రాజనర్సు, నారాయణ రెడీ సంతోష్ యాదవ్, రమేష్, సంతోష్ సండ్రుగు రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



**చేగుంట మార్చ్ 25 నవభూమి–** చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామంలో చిన్న వయసులో ఆకస్మిక మరణం పొందిన లిచిన్నబోయిన మహేష్ తండ్రి చెనబోయిన రవిలి చేగుంట మండల బి ఆర్ ఎస్ యువనాయకుడు లిఎం డి హాశం మోహిఉద్దీన్ జూనైడ్‌లి విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన వంతు సహాయంగా 5000 అందించడం జరిగింది

# పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

**ఖమ్మం, నవభూమి మార్చి 24 :** ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, జాషువా సాహిత్య వేదిక ఖమ్మం ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ లభించింది. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం నందు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 'డాక్టర్ సీతారాం సాహిత్యం పరిశీలన అనే అంశంపై పీహెచ్డీ చేశారు.